ప్రభాత
# జయభేరి
JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 27-01-2026
Medchal - Malkajgiri । Tuesday 27-01-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 241
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 241 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com



## వికసిత భారత్ లక్ష్యంగా రిపబ్లిక్ పరేడ్




- మేడ్ ఇన్ ఇండియా అటాక్ డ్రోన్ వ్యవస్థ
- ఆయుధ సామార్థ్యాన్ని చాటిన సైనికులు
- తొలిసారిగా పోరాట కవాతు
- ఈ కవాతులో సుమారు 6,000 మంది సిబ్బంది

**జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 26 :**

ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చారిత్రక ఘట్టాలకు వేదికయ్యాయి. ఈసారి కవాతులో భారత్ తన సైనిక పటిమను, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా, మునుపెన్నడూ లేని విధంగా ఐదు కొత్త విభాగాలు మొదటిసారిగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నాయి. వికసిత్ భారత్ సంకల్పంతో సాగిన ఈ పరేడ్‌లో ఈ కొత్త అదనపు ఆకర్షణలు దేశాభివృద్ధికి నిదర్శనంగా నిలిచాయి.ఈ ఏడాది పరేడ్‌లో అత్యంత కీలకమైన అరంగేట్రం ఆల్ ఉమెన్ లాజిస్టిక్ కార్ప్స్. భారత సైన్యంలో ...మిగతాది 2 లో

## అట్టహాసంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**జయభేరి, న్యూ డిల్లీ జనవరి 26 :**

;దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి ."వందే మాతరానికి 150 ఏళ్లు" ప్రధాన ఇతివృత్తంతో వేడుకలు నిర్వహించారు.. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో వేడుకలు ప్రారంభం కాగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భద్రతాబలగాల గౌరవవందనం స్వీకరించారు.జెండా ఆవిష్కరణ అనంతరం పరేడ్ ప్రారంభమైంది. 6050 మంది సైనికులతో ఈ పరేడ్ నిర్వహించారు. ఇందులో 17 రాష్ట్రాలు, 13 కేంద్ర ప్రభుత్వ శకటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా భారతీయ వ్యోమగామి శుభాన్ష్ శుక్లాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అశోక చక్ర ప్రదానం చేశారు.గణతంత్ర వేడుకలకు ఐరోపా మండలి అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రిపబ్లిక్ డే వేడుకలకు ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు పాల్గొన్నారు.

## అమరావతిలో ఫస్ట్ పరేడ్



- ప్రగతి ఎంతో సాధించామన్నగవర్నర్

**జయభేరి, అమరావతి, జనవరి 26 :**

ఆంధ్రప్రదేశ్‌లో రిపబ్లిక్‌డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అమరావతిలో తొలిసారిగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగరేవేశారు. హైకోర్టు సమీపంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన 22 ఎకరాల్లో నిర్వహించిన సెలబ్రేషన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొన్న ముఖ్య అతిథి గవర్నర్‌కు 11 దళాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం 22 శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. రాష్ట్ర స్థితిగతులను, ప్రభుత్వం ...మిగతాది 2 లో



- రైజింగ్ దిశగా దృఢమైన అడుగులు
- సమగ్ర, స్థిర అభివృద్ధికి ఇది రోడ్‌మ్యాప్.. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యం
- ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ప్రభుత్వం
- రాష్ట్ర సమతుల అభివృద్ధి కోసం కోర్, ప్యూర్, రేర్ మండలాలుగా విభజన
- వరిని ఎగుమతి చేసే స్థాయికి వ్యవసాయం
- రెండేళ్లలో 62,749 ఉద్యోగాల భర్తీ
- గణతంత్ర వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## రైతు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం

**జయభేరి, హైదరాబాద్, జనవరి 26 :**

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యాన్ని అందుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళ్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యంగా ముందుకెళ్తోందని చెప్పారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులు అర్పిస్తూ.. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం రాజ్యాంగ మూల స్తంభాలని గవర్నర్ పేర్కొన్నారు. ప్రజల చేత, ప్రజల కోసమే నడిచే వ్యవస్థ ప్రజాస్వామ్యం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ఈ ప్రజా ప్రభుత్వం, రెండేళ్లలో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని గవర్నర్ కొనియాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంపొందించేలా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ఆవిష్కరించిందన్నారు. సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించిందన్నారు. వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే, ఈ డాక్యుమెంట్ లక్ష్యమని తెలిపారు. ...మిగతాది 2 లో



## సింహం సింగిల్ అంటున్న కవిత

- అధికారం పోగానే, పార్టీలోని గ్రూపు రాజకీయాలు
- హరీశ్‌రావు, సంతోష్‌రావు టార్గెట్‌గా సొంత పార్టీ నేతలపై విమర్శలు
- అధిష్టానం కేసీఆర్ ఆదేశాల మేరకు కవితను పార్టీ నుంచి సస్పెండ్
- కొత్త రాజకీయ పార్టీ పెడతానని క్లారిటీ
- సింహం గుర్తుపై తమ అభ్యర్థులను పోటీకి నిలపబోతున్నారు

**జయభేరి, హైదరాబాద్, జనవరి26 :**

కల్వకుంట్ల కవిత.. భారత రాష్ట్ర సమితి మాజీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముద్దుల కూతురు. పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం పదవులు అనుభవించిన కవిత.. అధిష్టానం ప్రభుత్వం ఏం చేసినా మిన్నకున్నారు. అధికారం పోగానే, పార్టీలోని గ్రూపు రాజకీయాలు.. తనకు ప్రాధాన్యం దక్కడం ...మిగతాది 2 లో

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

- ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్.. కేటీఆర్ పిలుపు

**జయభేరి, హైదరాబాద్, జనవరి 26 :**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అనేక అబద్ధాలు, అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పక్కన పెట్టారు, పరిపాలన వదిలేశారని మండిపడ్డారు. చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత, మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఇవాళ బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ గులాబీ కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇలా హామీలిచ్చి అందర్నీ మోసం చేస్తుందని ఆనాడే చెప్పామని.. అన్నట్లుగానే రెండేళ్లలో రేవంత్ రెడ్డి ఏ ఒక్క వర్గాన్ని వదిలిపెట్టకుండా అందర్నీ మోసం చేశాడని తెలిపారు. వృద్ధుల నుంచి మొదలు ఆడబిడ్డల వరకు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు.. ఇలా అందర్నీ రేవంత్ రెడ్డి మోసం చేస్తూనే ఉన్నాడని అన్నారు. కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్న అన్ని వర్గాలు ఈరోజు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. సనసభ స్పీకర్ ధృతరాష్ట్రుని లెక్క మారాడని.. కళ్ళకు గంతలు కట్టుకొని నిజాలు చూడలేకపోతున్నాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీలో ,చేరి కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటే స్పీకర్ మాత్రం గుర్తించడం ...మిగతాది 2 లో



# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి భక్తులు

- స్వామివారి నిత్యరాబడి రూ.50.60 లక్షలు

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 26:**



తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం భక్తజన సంద్రమైంది. గణతంత్ర దినోత్సవం కావడంతో స్వామి,అమ్మవార్ల దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివస్తున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం వచ్చిన భక్తులతో ప్రధానాలయంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం,అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీ సుదర్శన నారసింహ హోమం, నిత్యకల్యాణం, నిత్య బ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ,స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి శీఘ్ర దర్శనానికి 4 గంటలు,అతి శీఘ్ర దర్శనానికి 2 గంటల సమయం పట్టినట్టు ఆలయ అధికారులు తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగే శ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**రామలింగేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు..**

యాదగిరి కొండపైన కొలువైన రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు కావడంతో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.

**శ్రీ నారసింహుడి నిత్యరాబడి..**

శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా సోమవారం రూ.50,60,181 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.1,63,350, బ్రేక్ దర్శనం ద్వారా రూ.4,26,300, వీఐపీ దర్శనం ద్వారా రూ.9,75,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.6,56,500, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.81,664, ప్రసాద విక్రయం ద్వారా రూ.16,06,265, కల్యాణకట్ట ద్వారా రూ.80,000తో పాటు వివిధ శాఖ,పాతగుట్ట ఆలయం ద్వారా ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 26:**



గణతంత్ర దినోత్సవ వేడుకలను యాదగిరిగుట్ట పట్టణంతో పాటు ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలు,గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలలు స్వచ్ఛంధ సంస్థలు,పార్టీ కార్యాలయాలు,పలు కార్మిక సంఘాల యూనియన్ల ఆధ్వర్యంలో త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి జాతీయ ఐక్యతను చాటారు. యాదగిరిగుట్ట పట్టణంలోని తహశీల్దార్,ఎంపీడీవో, మున్సిపల్,పోలీస్‌స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఆర్టీసీ డిపో, అగ్నిమాపక, వ్యవసాయశాఖ, గ్రంథాలయం, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, పాఠశాలలు, కళాశాలు, పోస్టాఫీస్‌తో పాటు ప్రైవేట్ పాఠశాలు, గౌడ్ సత్రం, పద్మశాలి, రెడ్డి, కుర్మ సత్రంతో పాటు, కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ, బీఆర్ఎస్ తదితర రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలలో యాదగిరిగుట్ట తహశీల్దార్ గణేష్‌నాయక్, ఎంపీడీవో నవీన్‌కుమార్, డీఎస్పీ శ్రీనివాస్‌నాయుడు, సీఐలు భాస్కర్, శంకర్ గౌడ్, ట్రాఫిక్ సీఐ కృష్ణ, ఆర్టీసీ డిపో మేనేజర్ మురళి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వివిధ రాజకీయ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.





**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి, సంక్షేమానికి రాజ్యాంగ ఫలాలు సద్వినియోగం చేసుకొని యువత ముందుకు సాగాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు. యాదాద్రి దేవస్థానంలోని యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జాతీయ పతాకాన్ని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ, ఈఈ దయాకర్ రెడ్డి, బి సురేంద్ర చార్య, ప్రధాన అర్చకులు, ప్రధాన పురోహితులు సత్యనారాయణశర్మ, ఎస్పీఎఫ్ సీఎస్‌వో శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు ప్రశంసా పత్రం

- 300 డ్రంకన్ డ్రైవ్ కేసుల పరిష్కారానికి గుర్తింపు

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 26 :**



77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఒక ప్రత్యేక గుర్తింపు లభించింది. విధి నిర్వహణలో అంకిత భావం ప్రదర్శించి, పెండింగ్ కేసుల పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన యాదగిరిగుట్ట ట్రాఫిక్ కానిస్టేబుల్ కె.శ్రీధర్ (PC 4573) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు,యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వివరాల్లోకి వెళ్లే... యాదాద్రి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరం నుంచి 2025 సంవత్సరాలకు సంబంధించి సుమారు 300 డ్రంకన్ డ్రైవ్ కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కేసుల సత్వర పరిష్కారానికి, న్యాయపరమైన ప్రక్రియను వేగవంతం చేయడంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీధర్ విశేష కృషి చేశారు. ఆయన చొరవతో ఈ మూడు వందలు కేసులు విజయవంతంగా క్లియర్ అయ్యాయి.

**గౌరవ పూర్వక సత్కారం**

సోమవారం యాదాద్రి భువనగిరి జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ శ్రీధర్ సేవలను కొనియాడుతూ ఆయనకు మెరిట్ సర్టిఫికేట్‌ను అందజేశారు. విధి నిర్వహణలో ఇలాంటి నిబద్ధత ఇతర సిబ్బందికి మార్గదర్శకమని వారు పేర్కొన్నారు.

**అభినందనల జల్లు..**

యాదాద్రి భువనగిరి జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీధర్‌ను యాదాద్రి ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ, ఎస్సైలు రాజు,దేవేందర్, ఇతర ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం వ్యక్తిగతంగా శ్రీధర్‌కే కాకుండా యాదాద్రి ట్రాఫిక్ విభాగానికే గర్వకారణమని ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.



# పరవాడలో జనవరి 29న చుక్క అక్కులు తాత తీర్థం

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో భీష్మ ఏకాదశి పురస్కరించుకొని జనవరి 29న గురువారం కీర్తిశేషులు చుక్క అక్కులు తాత తీర్థం సీతారామ కళ్యాణ మండపం ఆవరణలో సాయంత్రం నిర్వహిస్తున్నట్లు మండపం అధినేత గండి నమోబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు సాయంత్రం 5 గంటల నుండి చిడతలు, గరిడీలు, చిటికెల భజనలు, సప్త స్వర భక్తి గీతాంజలి వారిచే సంకీర్తనలు, ప్రసన్న కూచిపూడి నాట్య కళాశాల వారిచే నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు, భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు నమో బాబు తెలిపారు. కావున భక్తులు, ప్రజలు, గండి వారి,చుక్క వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించాలని కోరారు.



# ఒకరికి గాయాలు, మంత్రికి తప్పిన ప్రమాదం

- చైనా మంజాతో చిన్నారి మృతి

**జయభేరి, హైదరాబాద్ :**

కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజతో బాలిక మృతి చెందింది. ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వివేకానంద నగర్ సమీపంలో ఘటన జరిగింది. పాప ఒక్కసారిగా అరవడంతో ఆపి చూడగా గొంతుకు మాంజ చిక్కినట్లు తండ్రి గుర్తించాడు. తీవ్ర రక్తస్రావంతో నిష్విక ఆదిత్య (5)ను సమీప ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. కూకట్పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# జిల్లా కలెక్టర్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

**జయభేరి, యాదాద్రి భువనగిరి జిల్లా :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల అధికారిగా ఉత్తమ సేవలు అందించిన కలెక్టర్ ఎం.హనుమంత్ రావు ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేశ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకుంటున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు మాట్లాడుతూ.. అధికారుల సమష్టి కృషివల్లే జిల్లా ఈ అవార్డు దక్కిందన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమైన ప్రతీ ఒక్క అధికారికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు రావడం పట్ల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

# భార్య భర్తలు ఐకమత్యంతో విజయం సాధించాలి

- తొర్రూర్ లో ఘనంగా భార్యాభర్తల సదస్సు
- దైవజనులు ఈ వి తామస్



**జయభేరి, తొర్రూర్, జనవరి26 :**

మండల కేంద్రంలో ప్రేయర్ గాస్పల్ చర్చి పాస్టర్ జాన్సన్ జంగాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేవకుల భార్యాభర్తల సదస్సుకు ముఖ్యఅతిథిగా దైవజనులు తామస్ పాల్గొని ఆత్మీయ జీవితంలో ఎదగాలని కుటుంబ పరంగా విజయం సాధించాలంటే ప్రార్థన జీవితంలో ఎదుగుతూ కుటుంబంలో భార్యాభర్తలు ఎలా ఉండాలి ఒకరు అర్థం చేసుకొని ప్రేమతో ఒడిదుడుకులను ఎదుర్కోవాలని భార్యాభర్తల ఐకమత్యంతోనే విజయాన్ని సాధించవచ్చు అని తెలియజేశారు, కుటుంబ జీవితంలో విజయం సాధించి సమాజంలో కూడా గౌరవమైన స్థానంలో నిలవాలని సదస్సులో సలహాలు సూచనలుచేస్తూ వాక్యోపదేశం చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్సన్ కుటుంబ సభ్యులు వచ్చిన పాస్టర్ కుటుంబ సభ్యులకు ఆత్మీయ బహుమతులను అందించారు వారి కుటుంబం అరారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఎదగాలని పాస్టర్లంతా ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల పాస్టర్లు జటంగి డేవిడ్,రాజేష్,పి.జాషువా, ప్రభు కుమార్, బద్రు పాల్, రామాచెందరూ,చార్లెస్,దానియేలు తదితరులు పాల్గొన్నరు, తదనంతరం జరిగిన ప్రేయర్ గాస్పల్ చర్చి 2026 క్యాలెండర్ను ఆవిష్కరించారు.

# రోడ్డు విస్తరణ బాధితులకు షాపులు ఇస్తే..

- పోటీ నుంచి తప్పుకుంటా : పదోవార్డు బీఆర్ఎస్ అభ్యర్థి ఆవుల మమత -సాయి యాదవ్



**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 26 :**

యాదగిరిగుట్ట పట్టణ వైకుత ద్వారం నుంచి ఆర్య వైశ్య సత్రం వరకు గల రోడ్డు విస్తరణ బాధితులకు ప్రత్యామ్నాయ ఉపాధి కింద 41 షాపులు కేటాయిస్తామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇస్తున్న హామీలు మున్సిపల్ ఎన్నికల ఓట్ల రాజకీయం మాత్రమేనని పదవ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆవుల మమతా సాయి యాదవ్ అన్నారు. వైకుంత ద్వారం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాక ముందే రోడ్డు విస్తరణ బాధితులకు షాపులు కేటాయిస్తూ జీవో విడుదల చేస్తే ఎన్నికల బరి నుంచి తప్పుకునేందుకు సిద్ధమని సంచలన ప్రకటన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయ్యింది. ఇంతవరకు ఎందుకు పట్టించు కోలేదు? చిత్తశుద్ధి ఉంటే తక్షణమే దుకాణాల కేటాయింపు జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హోదా కోసం తాను రాజకీయలలోకి రాలేదని, ఒక మున్సిపల్ కౌన్సిలర్ గా 10వ వార్డులో ఐదేళ్ల పదవి కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని,ఇంకా చేయాల్సిన పనులు మిగిలి ఉన్నాయని అందుకే పోటీలో ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ పాలనలో హామీలే తప్పా వాటి అమలుపై శ్రద్ధలేదని విమర్శించారు. షాపుల కేటాయింపు రాజకీయం కాకుంటే మంజూరు హామీ జీవో విడుదల చేస్తే ఎన్నికల పోటీ నుంచి తప్పుకునేందుకు సిద్ధమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గంగసాని నవీన్,10వ వార్డు నాయకులు కొమురయ్య, రామావత్ చంద్ర నాయక్, అజయ్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలియక చేసాను.. ఒక్క ఛాన్స్ ప్లీజ్

**జయభేరి, ఖమ్మం :**

సోషల్ మీడియాలో ప్రైవేట్ విద్యాసంస్థల అడ్మిషన్లకు ప్రమోట్ చేస్తున్నారంటూ ఖమ్మం జిల్లా మామిళ్ళగూడెం ప్రభుత్వ స్కూల్ టీచర్ గౌతమిని విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఉత్తర్వులో పేర్కొన్నారు. అయితే తాను తెలియక చేశానని, ఒక్క ఛాన్స్ ఇవ్వాలని గౌతమి వేడుకుంటున్నారు. తనపై వస్తున్న ట్రోలింగ్‌తో సూసైడ్ చేసుకోవాలని అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.



## మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

జయభేరి, తుర్కపల్లి, జనవరి 26 :

తుర్కపల్లి మండలం రుస్తాపురం పల్లెపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఐక్యంగా నిలుపుతాయని అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సోక్కుల మోహన్ రెడ్డి, సర్పంచ్ పాంగల నవనీత బాలకృష్ణ, రుస్తాపురం సర్పంచ్ పడమటి సంతోష్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేంద్రరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్న గోనె మధు



జయభేరి, తుర్కపల్లి, జనవరి 26 :

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్ కార్యాలయంలో భూ సేకరణ విభాగంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన గోని మదు కు ఉత్తమ ఉద్యోగిగా అవార్డును జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయం అందజేశారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు మధు కు అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. రాబోవు కాలంలో మరిన్ని మంచి అవార్డులు తీసుకొని మండలానికి, గ్రామానికి పేరు తీసుకురావాలని పలువురు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## మరోసారి పులి బీభత్సం



జయభేరి, తుర్కపల్లి, జనవరి 26 :

తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో మరోసారి పులి బీభత్సం చేసింది. సోమవారం గ్రామానికి చెందిన గొట్టె శ్రీశైలం బావి దగ్గర లేగ దూడను కొరికి చంపివేసింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా రెండు మూడు మండలాల్లో సంచరిస్తున్న పులి దత్తాయిపల్లి గ్రామ అడవి ప్రాంతంలో తిరుగుతుందని అన్నారు. గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామంలో ఉన్న వ్యవసాయ బావి వద్దు అన్న పశువులను, మేకలను గొర్రెలను ఇంటి వద్దకు తీసుకొని వెళ్లి కట్టేయాలని సూచించారు. ఎలాంటి ఆనవాళ్లు అనుమానాలు వచ్చిన వెంటనే ఫారెస్ట్ అధికారులు, పోలీసులకు తెలియజేయాలని అన్నారు. వెంకటాపురం, వీరారెడ్డిపల్లి, తిరుమలపురం, వాసాలమర్రి గ్రామ ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. పులి సంచరిస్తుందని అందుకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఫారెస్ట్ అధికారులకు సహకరించి పులిని పట్టించే ప్రయత్నాలు చేయాలని అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జయభేరి, తుర్కపల్లి, జనవరి 26 :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 42 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని సంతోషంగా గడిపారు. అనంతరం తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగం సత్తయ్య, ఆకుల శ్రీనివాస్, పలుగుల శ్రీనివాస్, పలుగుల గోపాల్, వీర అశోక్, పలుగుల నాగేష్, దాసు నాయక్, పూసల మల్లేశం, నారా లక్ష్మీనరసయ్య, గడీల రామచంద్రం, వీర రామచంద్రం, గని ముక్కుల వెంకటచారి, కమ్మరి రాములు, జిల్లా గణేష్, ఎం గోవర్ధన్, అర్చన పల్లి సుజాత, రమాదేవి పాల్గొన్నారు.

# నాగులపల్లికి నూతన బీటీ రోడ్డు

- 1 కోటి 70 లక్షల నిధులతో నూతన రోడ్డు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఫరూక్ నగర్ నుండి నాగులపల్లి పరిధి వరకు నూతవ బీటీ రోడ్డు
- కల్వర్టుకు 40 లక్షల నిధులు...
- మొత్తం 2 కోట్ల 10 లక్షల నిధులు మంజూరు...
- ప్రయాణికులకు తప్పనున్న రోడ్డు తిప్పలు
- శరవేగంగా రోడ్డు పనులు 3 నెలలో పూర్తి చేస్తాం...
- అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తా...
- ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కష్టాలు రానివ్వను...



జయభేరి, షాద్ నగర్, జనవరి 26 :

రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామ రూపురేఖలు మారనున్నాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూక్ నగర్ నుండి నాగులపల్లి పరిధి వరకు 1 కోటి 70 లక్షల నిధులతో నూతన బీటీ రోడ్డు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అదే విధంగా 40 లక్షల నిధులతో కల్వర్టు. మొత్తం నిధులు 2 కోట్ల 10 లక్షల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభించనున్నారు. రాసుమళ్ళ గూడా సర్పంచ్ నత్తి శివరాములు, నాగులపల్లి గ్రామ సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, ఈదుల పల్లి గ్రామ సర్పంచ్ గణేష్ గౌడ్, నాగులపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు గడిగెల పాండుగౌడ్, నరసింహ చారిల చేత కొబ్బరికొట్టించి శంకుస్థాపన పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్.

ఇక ప్రయాణికులకు తప్పనున్న రోడ్డు తిప్పలు. రోజు రోడ్డు మార్గంలో ప్రయాణిస్తూ ఇంకెప్పుడు రోడ్డు అని తీవ్ర ఇబ్బంది పడ్డా ప్రయాణికులు ఇప్పుడు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...ఇది ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయనలే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. షాద్ నగర్ కు కూత వేటు దూరంలో ఉన్న నాగులపల్లి గ్రామనికి రోడ్డు లేకపోవటం, ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వార్త పత్రికల ద్వారా, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేయటానికి సిద్ధం రోడ్డు పనులు నాణ్యతతో కూడిక విధంగా ఉండాలి అని అన్నారు. మొత్తం 2 కోట్ల 10 లక్షలు రూపాయలతో నూతన రోడ్డుకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే శంకర్.... అన్ని విధాలుగా నాగులపల్లి అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని అన్నారు. ప్రజల సాధక బాధలు తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఏ ఆపద ఉన్నా ప్రజలు నన్ను సంప్రదిస్తే చాలు తక్షణమే సమస్యల పరిష్కారం కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాసుమల్లగుడ గ్రామ సర్పంచ్ నత్తి శివరాములు, నాగులపల్లి గ్రామ నాల్లపురం సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, ఈదులపల్లి గ్రామ సర్పంచ్, గణేష్ గౌడ్ ఉప సర్పంచ్ సుమన్ గౌడ్, నాగుల పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు గడిగెల పాండుగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు; నందిమల రాములు గౌడ్ ఆవుల రవీందర్ రెడ్డి, కమలాజీ నరసింహ చారి, మాలా శంకరయ్య, టీ.వెంకటేష్, ఎన్.వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు, గోడల బౌరయ్య, వానరాసి స్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు; బి. హనుమంతు, అంజి, రామక్రిష్ణ, సంపత్ కుమార్, శ్రీను, శివ, రాములు, రాసుమల్లగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేష్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేందర్, మెరుగు రవీందర్, పిరంగి నవీన్ వార్డు మెంబర్ శీను తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

జయభేరి, డిండి :

డిండి మండలం చెరుకుపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించినారు. ఆలయ ధర్మకర్తలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మూడు రోజులు కళ్యాణ మహోత్సవములు నిర్వహించినారు. గణపతి పూజ స్వస్తి వాచనం కంకణ దారణ నవగ్రహ మంటపరాధనా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి అభిషేకం అలంకరణ షాడో శోప చార పూజలు మహా మంగళహారతి అగ్ని ప్రతిష్టాపన గణపతి నవగ్రహ మూలం విరాట్ హోమం పూర్ణాహుతి ప్రదోష పూజ మంగళహారతి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించినాము అని ఆలయ ధర్మకర్తలు గ్రామ ప్రజలు తెలియజేసినారు.

## అలియాబాద్ మున్సిపల్ పరిధిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- మున్సిపల్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషనర్ చంద్రశేఖర్



జయభేరి, శామీర్ పేట్ :

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అలియాబాద్ మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో కమిషనర్ చంద్రశేఖర్ పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా లాల్ గడి మలక్ పేట్, తుర్కపల్లి, మురహరిపల్లి, యడారం, మజీద్ పూర్ లోని వార్డు కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో కమిషనర్ తో పాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్లు, రాజ్యాంగ ఫలాలు అందరికీ అందినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ రెవెన్యూ ఆఫీసర్ వేణుగోపాల్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఇంచార్జ్ టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ విజయ్ కుమార్, ఇంచార్జ్ మెప్మ ఆఫీసర్ ప్రమీల దేవి మరియు బిల్ కలెక్టర్లు కంప్యూటర్ ఆపరేటర్స్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- దేవుని బండ తండ గ్రామపంచాయతీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండా ఎగరవేసిన దేవుని బండ తండ సర్పంచ్ మూడవత్ శ్రీను

జయభేరి, షాద్ నగర్, జనవరి 26 :



రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు దేశ పౌరులు కృషి చేయాలని దేవుని బండ తండ సర్పంచ్ మూడవత్ శ్రీను పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేవుని బండ తండ గ్రామపంచాయతీ లో సర్పంచ్ శ్రీను గారు జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ.. 26 జనవరి 1950న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికత వంటి విలువలను దేశానికి అందించిందన్నారు. కానీ నేడు ఈ రాజ్యాంగ హక్కులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయన్నారు. కార్మిక, రైతు, దళిత, ఆదివాసీ, మహిళా వర్గాల హక్కులు కాలరాస్తూ, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలు అమలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పాలకులు, ప్రజా రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ వర్గాలకు అప్పగిస్తూ, పేద ప్రజల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తున్నారన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల రైతు సంక్షోభం దేశాన్ని కుదిపేస్తున్నాయన్నారూ ఈ గణతంత్ర దినోత్సవసందర్భంగా, రాజ్యాంగ విలువలను రక్షించేందుకు, ప్రజాస్వామ్య హక్కుల కోసం, శ్రమజీవుల ఐక్యతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో దేవుని మండల తండ ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్, వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి గీతా, ధరంసోత్ ,చందన్ కుమార్ ,బాదావర్ శంకర్ ,గ్రామ యువకులు పవన్, ఈశ్వర్, వీరేష్ రమేష్ ,అంగన్వాడి ఉపాధ్యాయులు ,ఆశ వర్కర్ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి

జయభేరి, షాద్ నగర్, జనవరి 26 :



రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామములో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ పతాకం ఎగరవేసారు. అనంతరం ప్రభుత్వ పాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ నాలాపురం రాధిక అశోక్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... పాఠశాల సమస్యలపై ఆరాతీసారు గత రెండు మూడు రోజుల క్రితం పాఠశాల సమస్యలపై ఒక పత్రిక విలేకరి సామాజిక మాధ్యమాల్లో నూతన వసతులు పాఠశాల ఆవరణలో ఆహ్లాదకమైన వాతావరం ఉండాలి అందులో రాసారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు వస్తే తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ పెద్దలు ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ మహిళలు ,గ్రామ యువకుల ఆధ్వర్యంలో త్వరలో గ్రామ సభ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు అరుంధతి వెంకటరెడ్డి మాట్లాడుతూ... పాఠశాల నూతన వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టీ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని తమకు తోచిన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ నాయక్ మాట్లాడుతూ... ఇదివరకు గతంలో ఉన్న పాఠశాల ఇప్పుడు పూర్తి స్థాయిలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని మా వంతు మేము కృషి చేస్తామని అన్నారు. దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి శంకర్, ఉప సర్పంచ్ సుమన్ గౌడ్, వార్డు సభ్యులు; జి.బౌరయ్య, వి.సబిత, వి.స్వామి, ఎం .కుమార్, లక్ష్మీ నరసమ్మ, మాజీ ఉప సర్పంచ్ వి. యాదయ్య, మాజీ వార్డు సభ్యుడలు ,పాండు గౌడ్ బి.కుమార్ ,గ్రామ పెద్దలు; నారాయణ, పోచయ్య, ఎం.శంకరయ్య యువకులు... దాసు, అంజి, రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, మహిళా సంఘం అధ్యక్షులు, మహిళలు, గ్రామ యువకులు విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరుల పాల్గొన్నారు.


## గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశ గౌరవం

జయభేరి, మేడిపల్లి :




ఉప్పల్ డిపో, బోడుప్పల్‌లో ఉన్న శ్రీ చైతన్య ఈటెక్నో స్కూల్, శ్రీ చైతన్య ప్రైమ్ స్కూల్, శ్రీ చైతన్య ఒలింపియాడ్ స్కూల్‌లు 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా, దేశభక్తి వాతావరణంలో జరుపుకున్నాయి. ఈ వేడుకలను ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సామ శోభారాణి, డైరెక్టర్ సామ అభిషేక్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, ఐక్యత, క్రమశిక్షణ, జాతీయ విలువల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు దేశభక్తి నృత్యాలు, గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతపై పాఠాలు, ప్రసంగాలు, కరాటే ప్రదర్శనలుతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను, ఆత్మవిశ్వాసాన్ని, దేశభక్తిని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి 2024-2025 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి టాపర్లను ఘనంగా సత్కరించారు. వారి కృషి, అంకితభావాన్ని ప్రశంసిస్తూ, ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశ గౌరవం, గర్వంతో ముగిసి, అందరిలోనూ ప్రేరణను నింపాయి.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మండలం కొత్త మొలకర సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మరియు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 77 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు.జాతీయోద్యమ నాయకులు, రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక అభివృద్ధి, సంక్షేమ, ప్రజాహిత కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రక్షాళించి, టీచర్ల పోస్టులు భర్తీ చేయడంతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించాలని లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టిందని, ఐటిఐ లను ఏటీసీలుగా పునరుద్ధరించిందని, ప్రాథమిక విద్య నుంచే విద్యార్థులకు AI పై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తూ ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు సాగుతున్నామని తెలిపారు.గత పదేళ్ల పాలనలో టీచర్ల నియామకాలను చేపట్టలేదని, విద్యాశాఖకు నిధులు కేటాయించలేదని బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖకు అధిక నిధులు కేటాయించడంతో పాటు 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశామని, 15 ఏళ్ల తర్వాత సుమారు 19,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, స్కూలు ప్రారంభమైన మొదటి వారంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు పంపిణీ చేశామని, పదేళ్లలో ఎన్నడు లేని విధంగా విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు.దేవరకద్ర నియోజకవర్గం లో బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి, కనీసం డిగ్రీ కాలేజ్ ను ఏర్పాటు చేయలేకపోయారని, కానీ తాము అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ మంజూరు ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఏకాగ్రతతో చదువుకోవాలని, పదవతరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని, విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుందని తెలిపారు, చదువుకుంటే ప్రపంచాన్ని చేయించవచ్చని అన్నారు.తాను, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయికి వచ్చామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

- తీదేడు గ్రామ ప్రజలందరికి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి



జయభేరి, చింతపల్లి :

భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం (జనవరి 26) సందర్భంగా తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్వాడి కార్యాలయాలు, మండల పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలలో ఎగురవేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ గ్రామ ప్రజలందరికి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది వారి మేధో కృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణమన్నారు. రాజ్యంగం మన భారత దేశానికి అత్యున్నత చట్టం,మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమన్నారు.
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మన రాజ్యాంగం పితామహుడని మనం ఎల్లప్పుడూ మన రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు. నేను భారతధేశ పౌరురాలిగా గర్వపడుతున్నాను.మన పాఠశాల అభివృద్ధి కోసం నా శాయశక్తులా పనిచేస్తానని హామి ఇస్తున్నాను.మన పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని దయచేసి చదువును కష్టంతో కాకుండా ఇష్టం చదవాలని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గొవర్ధనాచారి,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్ ముదిరాజ్, సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి యాదవ్, శివర్ల పర్వతాలు యాదవ్, ప్రధానోపాధ్యాయులు గడ్డం సురెందర్, సత్తయ్య, మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- షాద్ నగర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- ఎసిపి కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన డీసీపీ శిరీష
- భారతదేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్న డిసిపి శిరీష



జయభేరి, షాద్ నగర్, జనవరి 26 :

ఎందరో పోరాట వీరుల త్యాగాల వల్ల మనం నేడు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక జరుపుకుంటున్నామని డీసీపీ శిరీష అన్నారు.సోమవారం షాద్ నగర్ ఏసిపి కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి అమరవీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డిసిపి శిరీష మాట్లాడుతూ... ఎందరో పోరాట వీరుల త్యాగాల ఫలితం వలనే మనకు రాజ్యాంగం ఏర్పడిందని పూర్ణ స్వరాజ్ డిక్లరేషన్ కు ప్రతికగా జనవరి 26 1950 భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన కారణంగా భారతదేశమంతా ఘనంగా ఒక పండుగగా మనం వేడుక చేసుకుంటామని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చిన రోజు ప్రతిష్ఠాత్మక పారేడ్లు, కవాతులు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఈ రోజున దేశం మొత్తం గర్వించబడుతుంది. నిజంగా ఒక గొప్ప సందర్భం ఇది మన దేశం యొక్క స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాన్ని, ఐక్యతను ప్రతిబింబిస్తుంది. ప్రతి సంవత్సరం ఈ రోజున మనం మన చరిత్రను, మన సంస్కృతిని గుర్తుచేసుకుంటాం అని డీసీపీ శిరీష పేర్కొన్నారు. డ్యూటీలో బాధ్యతయుతంగా వ్యవహరించిన వారికి డీసీపీ చేతుల మీదగా పలువురికి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ సిఐ, విజయ్ కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జయభేరి, తుర్కపల్లి, జనవరి 26 :



తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.
తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జలజ కుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సోమోల వెంకటేష్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ తక్కియోద్దీన్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీ ఉమా, ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ మంజూషా రాణి, పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏ ఈ బిక్షపతి, జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాపల్లి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం రాధిక, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రమణ ,ఎస్టి హాస్టల్లో వార్డెన్ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో కరస్పాండెన్స్ దశరథ గౌడ్, పడాల మెమోరియల్ హైస్కూల్లో కరస్పాండెన్స్ పడాల శ్రీనివాస్, అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# దేవరకద్ర ఆర్యవైశ్యుల ఆధ్యాత్మిక యాత్ర

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు సోమవారం ఒక్కరోజు ఆధ్యాత్మిక యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు స్వరూప శ్రీ దేవరా నేమికల్ ఆంజనేయ స్వామివారిని వారు దర్శించుకున్నారు. అలాగే కసాపురంలోని నేటి కంటి ఆంజనేయస్వామి వారిని కూడా వారు దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఎస్ఐ, పోలీస్ సిబ్బంది



జయభేరి, దేవరకద్ర :

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి చేతుల మీదుగా దేవరకద్ర ఎస్ఐ నాగన్నతో పోలీస్ సిబ్బంది ఉత్తమ సేవ ప్రశంస పత్రాలను అందుకున్నారు. వృత్తి ధర్మంలో భాగంగా ఎస్ ఐ, పోలీసులు అందించిన సేవలను గుర్తించి గణతంత్రం సందర్భంగా వారికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు ఎస్ ఐ తో పాటు పోలీసులను అభినందించారు.

# బస్వాయ పల్లి లో గణతంత్ర దినోత్సవ వేడుకలు




జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం బస్వాయపల్లిలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకం ఆవిష్కరణ

జయభేరి, శామీర్ పేట్ :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని, జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం,మరియు సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. సోమవారం శామీర్ పేట్ లోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కలెక్టర్ వివరించారు. జిల్లాను అన్నిరంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి లో ముందుంచేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను కోరారు. ఇక గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మల్కాజ్ గిరి డీసీపీ సీ హెచ్ శ్రీధర్, డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, కలెక్టరేట్ ఎఓ సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్



జయభేరి, శామీర్ పేట్ :

అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి తుంకి భాస్కర్ ఆధ్వర్యంలో మజీద్ పూర్ చౌరస్తాలో వేడుకలు నిర్వహించగా, ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ వంగరి ఉదయ్ కుమార్ లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన గీతాన్ని ఆలపించారు. ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితంగా మనకు రాజ్యంగా ఫలాలు దక్కాయని, వారిని ఆదర్శంగా తీసుకుని దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరు పాటు పడాలని ఈ సందర్భంగా వారు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీర్కూరి వెంకటేష్, మామిండ్ల అశోక్ కుమార్, సీహెచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దేశ సేవలో పాలు పంచుకోవాలని పిలుపు

- శామీర్ పేట మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సీనియర్ ఉద్యమకారులు అఫ్జల్ ఖాన్



జయభేరి, శామీర్ పేట్ :

శామీర్ పేట మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇక సీనియర్ ఉద్యమ కారులు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు భారతావని కి బంధ విముక్తి కలిగించిన వీరులను ఎన్నడూ మరవరాదని అదే విధంగా రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేసిన అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమాని అన్నారు. ప్రతి ఒక్కరు దేశ సేవలో పాలు పంచుకుంటూ ఈ భారతావని కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపిటిసి విలాసాగరం సుదర్శన్, మాజీ ఉప సర్పంచ్ నర్ల రమేష్ యాదవ్, డప్పు సాయిబాబా, పవన్ గౌడ్, బుర్క నర్సింగ్ రావు, సత్యనారాయణ, బాబు, బర్క వెంకటేష్, షాఘంటి రమేష్, నర్సింగ్ ,షోయబ్, శ్రీకాంత్, బత్తిని చందర్ గౌడ్, అజీం, తదితరులు పాల్గొన్నారు.

# గృహిని అదృశ్యం



జయభేరి, మేడిపల్లి :

మేడిపల్లి పిఎస్ పరిధిలోగల కాశి వాణి సింగారంలో నివసించే ఆడేపు యాదగిరి కి 20 ఏళ్లు క్రితం ఆడెపు వాసవి (38) తో వివాహం జరిగినది వారికి ఇద్దరు పిల్లలు. వారు గత కొంతకాలం నుండి పైన తెలిపిన చిరునామా నందు నివాసం ఉంటున్నారు. ఇటీవల కాలంలో తన భార్య వాసవి ఫోన్లో మాట్లాడుతున్నదని యాదగిరి కోప్పడంతో తేదీ 18.1.2026 నాడు సాయంత్రం ఏడున్నర గంటలకు ఇంట్లో ఎవరు చెప్పకుండా బయటికి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. కావున ఎవరికైనా ఎటువంటి సమాచారం లభించినాచో మేడిపల్లి పిఎస్ వారికి సమాచారం ఇవ్వగలరు.



## అగనంపూడి విఎంఆర్ మాల్ లో గొన్న కళాశాల విద్యార్థులు ఫ్లాష్ మోబ్

**జయభేరి, పరవాడ:**

గొన్న కళాశాల విద్యార్థులు నిర్వహించబోయే యూతేరియా 2026 టెక్& కల్చరల్ ఫెస్ట్ సందర్భము గా డ్రగ్స్ పై అవగాహన కల్పించెందుకు ఫ్లాష్ మోబ్ కార్యక్రమంను గొన్న కళాశాల విద్యార్థులు విఎంఆర్ మాల్ అగనంపూడి లో నిర్వహించారు.ఈ సందర్భంగా గొన్న కళాశాల సెక్రెటరీ హెమ్ చాంద్ నాయుడు మాట్లాడుతూ ఈ అవకాశము కల్పించిన విఎంఆర్ మాల్ యాజమాన్య కి మరియు మాల్ మేనేజర్కి ధన్య వాదులు తెలిపారు.

## దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్కూటీలను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల దివ్యాంగులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐ, మున్సిపల్ కమిషనర్ కు అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జయభేరి, దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకున్న దేవరకద్ర ఎస్ ఐ నాగన్న, స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ నరేష్ లకు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సోమవారం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వారికి పూలమాలలు వేసి సన్మానించారు. ఇక ముందు భవిష్యత్తు లో విధులు సక్రమంగా నిర్వర్తించి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్




**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని చర్చిలకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) చెక్కులను అందజేశారు. ఒక చర్చికి రూ.30వేలు చొప్పున నియోజకవర్గంలోని 18 చర్చిలకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేసింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయా గ్రామాల వారికి అందజేశారు. అలాగే మున్సిపాలిటీకి సంబంధించి స్థానిక నాయకులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి చెందిన వివిధ పార్టీల చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో సోమవారం బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని దేవరకద్ర మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు స్థానిక పాత బస్టాండ్ దగ్గర జాతీయ జెండా ఎగురవేశారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సమర యోధుడుల చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహానీయుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. డా. బీఆర్ అంబేద్కర్ రచించిన భారతదేశం రాజ్యాంగం అమలు ప్రారంభమైన రోజు గుర్తుగా ప్రతి యేటా మన దేశంలో జనవరి 26 న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మున్నూరు బాల్ రాజ్, సత్యం సాగర్, దొబ్బలి ఆంజనేయులు, చల్మా రెడ్డి, యుగంధర్ రెడ్డి, రాధాకృష్ణ, మెడికల్ రాము, సయ్యద్ గౌస్, సిరాజ్, హస్నోద్దీన్, అజారుద్దీన్, కొండల్, రాజు, బాలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరవాడ పైడితల్లమ్మ పండుగకు వేళాయె..






**జయభేరి, పరవాడ :**

మండలకేంద్రమైన పరవాడలో గల గ్రామ దేవత పైడితల్లమ్మ పండుగకు సంబంధించి ఆదివారం సమావేశమును ఏర్పాటు చేశారు. సంవత్సరం పొడవునా గ్రామంలో జరిగిన గ్రామ దేవతలు, దేవుళ్ళ పండుగల ఆదాయ, ఖర్చులను పంచాయతీ పెత్తందారులు, పాలకవర్గ సభ్యులు గ్రామస్తులకు తెలియజేసారు. ఈ క్రమంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన ఆభరణాల విషయమై చర్చ సందర్భంగా ఊరి పెద్ద మనిషిగా చలామని అయ్యే వ్యక్తి మైక్రోఫోన్లో (మైక్) మాట్లాడేటప్పుడు నియంత్రణ కోల్పోయి సదరు ఈ సమావేశంలో మైక్ లో తన దురదను తీర్చుకున్నారు. అమ్మవారికి భక్తులు మొక్కు రూపంలో సమర్పించే వెండి,బంగారు కాసులు, చిన్న చిన్న వస్తువులు ఆలయ ధర్మ కర్త (ఆలయాన్ని నిర్మించదలచిన వ్యక్తి) అయిన వ్యక్తి దగ్గరే ఉండడం అమ్మవారి ఉత్సవాలు జరిగేటప్పుడు వాటిని అలంకరించడం తదనంతరం వారి వద్దే ఉండడం జరుగుతూ వస్తుంది.ఇంతకు పూర్వం కూడా పాలకవర్గంలో ఎవ్వరు ఉన్న అమ్మవారికి ఎవ్వరైనా కానుకలు సమర్పిస్తే వాటిని ధర్మకర్త దగ్గరే ఉంచేవారు.గత ఎన్నికల్లో పాలకవర్గంలోకి వచ్చిన వ్యక్తికి కొత్త ఆలోచన వచ్చి అమ్మవారికి సంబంధించిన వస్తువులు పంచాయతీ పాలకవర్గంలో ఎవ్వరు ఉంటే ఆ వ్యక్తి దగ్గరే ఉండాలని నిబంధన తీసుకొని రావడంతో పంచాయతీకి ముందు కాలంలో పాలకవర్గంలో ఉన్న వ్యక్తి తన కుటుంభం వారు అమ్మవారికి సమర్పించిన ఆభరణాలను ప్రస్తుత పాలకవర్గంలోని పెద్దవ్యక్తికి ఇవ్వడంతో అక్కడ నుండి ధర్మకర్త దగ్గర ఉన్న వస్తువుల మీద కన్ను పడగా ఈ విషయమై భిన్న వాదనలు వస్తున్నాయి.

ఆదివారం జరిగిన సమావేశంలో పైడితల్లమ్మ ఆలయ ధర్మకర్త ఆయన వ్యక్తిగత కారణాలతో హైదరాబాద్ వెళ్లడంతో ఈ విషయాన్ని గమనించి చరమాంకంలో ఉన్న పాలకవర్గ పెద్ద మనిషి ఊరిలో పెద్దమనిషిని వేదిక మీద కూర్చోబెట్టారు.ఊరిలో పెద్ద మనిషికి స్వతహాగా ఉన్న వాక్కు దురద వలన సమావేశంలో మైక్ ఇవ్వడంతో ఆయనకు ధర్మకర్త ఊరులో లేరని తెలుసిన, మిగిలిన ఆభరణాలు ధర్మకర్త దగ్గర ఉన్నాయని తెలిసిన, ధర్మకర్త అభరాణాలు వివరాలు ఇంతక క్రితం సమావేశల్లలో తెలియజేసిన ఆ వస్తువులను ఎవ్వరో దొంగిలించుకుపోయినట్లు, అమ్మవారికి ఆమె వస్తువులు ఎలా తెచ్చుకోవాలో తెలుసని అత్యంత చులకనా భావంతో మాట్లాడటంతో ఇలాంటి మాటలు అసభ్యకరంగా అనిపించిందని ఇలాంటి వ్యక్తులను సభ్యసమాజంలో తిరగనివ్వకూడదని ఇది అంతా పాలకవర్గ పెద్దవ్యక్తి నక్కజీత్తుల రాకీయంలో భాగమేనని ధర్మకర్తపై అలాంటి మాటలు రాబోట్టుకొని శునకానందం పోడుతున్నారని అమ్మవారి ఆలయ అభివృద్ధిని పక్కన పెట్టి ఇలాంటివి తెర పైకి తెచ్చి తనపై విమర్శకుల మాటలు మల్లించుకొంటున్నారని సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. పండగ సమావేశంలో ఆవేశపడ్డ ఊరి పెద్దమనిషి గ్రామంలో వార్డు సభ్యుడుగా కూడా లేరని గతంలో పంచాయతీ పాలకవర్గానికి చెందిన వారి కుటుంభ సభ్యుడు మాత్రమేనని ప్రస్తుత పాలకవర్గ పెద్ద మనిషి పది సంవత్సరముల క్రితం రాజకీయంలో ఏకాకై, ఎవరినైతే ఈరోజు బదనాం చేస్తున్నారో అదే వ్యక్తి దగ్గరకి వచ్చి నేను నీతో కలిసి పనిచేస్తాను అని నమ్మించి ఐదు సంవత్సరములు తిరిగేసరికి తనకున్న ధనబలంతో నమ్మిన వ్యక్తిని వంచించిన వ్యక్తి ఈరోజు సత్యశీలురు, శుద్ధపూసలు, పతివ్రతలుగా సమాజంలో చలామణి అవ్వుతుండడంతో గ్రామ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



## గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల, దేవరకొండలో 77వ గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు, విద్యార్థినీలు తమ దేశభక్తి ఉట్టిపడేటట్టుగా నాట్య గాన ప్రదర్శనలు చేస్తూ, అధ్యాపకులు వ్యాస, ఉపన్యాస, ఆటల పోటీలు నిర్వహిస్తూ, బహుమతి ప్రధానం చేస్తూ ఘనంగా జరుపుకున్నారని. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, NSS UNIT I &II పి.ఓ.లు, NCC ICT, పీడీ, అధ్యపక బృందం పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం హరిప్రియ తెలియజేశారు.

## చందంపేట స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జయభేరి, చందంపేట :**

గణతంత్ర దినోత్సవ వేడుకలు 77వ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ చందంపేట యందు విద్యార్థులు ర్యాలీగా చందంపేట గ్రామములోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో ,కుడలలో జెండాలను ఎగరవేసి ప్రభాత్ బేరి నిర్వహించి హైస్కూల్ యందు జెండా ఎగురవేసి ఏర్పాటుచేసిన బహుమతి ప్రధాన కార్యక్రమమునందు జిహెచ్ఎం శ్రీమతి లీలారాణి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం మనకు గణతంత్ర దినోత్సవంలకు జెండా ఎగరవేయడంలో తేడా ఉందని మన రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న ఈ దినమును గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నామని బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి రాజ్యాంగ నిపుణులు మన రాజ్యాంగాన్ని రచించారని ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగము మనదని వివరించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాధమ్మ, ఎం చంద్రశేఖర్, గోవిందు కొండయ్య ,జోసెఫ్ చౌదరి, రామచంద్రు ,ఎల్ మధు, విజయ, డాక్టర్ సంధ్యారాణి, విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం వేడుకలు



**జయభేరి, సైదాపూర్ :**

సైదాపూర్ మండల కేంద్రంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భూక్య యాదగిరి, ఎమ్మార్వో శ్రీనివాస్, దొంత సుధాకర్, కొత్త మల్లారెడ్డి గుండారపు శ్రీనివాస్ కొత్త తిరుపతి రెడ్డి కూతురు విద్యాన్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి సమ్మ్యాగ్గలింగ్ కేసులో అరెస్ట్

- 40 గ్రాముల గంజాయి, 6 సెల్ ఫోన్లు, 3 బైకులు స్వాధీనం

**జయభేరి, పరవాడ:**



పరవాడ డీస్పీ విష్ణు స్వరూప్ మార్గదర్శకత్వంలో పరవాడ సీఐ ఆర్ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల అక్రమ విక్రయం మరియు స్వాధీనాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో, తేదీ 25.01.2026 రాత్రి సుమారు 9.00 గంటల సమయంలో ఎస్ఐ కృష్ణారావు అందిన నమ్మకమైన సమాచారంపై పరవాడ మండలం ఈ . మర్రిపాలెం గ్రామం గొన్నా కాలేజ్ కు సమీపంలోని కొండ ప్రాంతంలో పోలీస్ బృందం ఆకస్మికంగా దాడి నిర్వహించింది. ఈ రైడ్ లో గంజాయిని అక్రమంగా స్వాధీనంలో ఉంచుకుని చిన్న చిన్న పొట్లాలుగా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. దాడి సమయంలో 40 గ్రాముల గంజాయి స్వాధీనం, 6 సెల్ ఫోన్లు, 3 మోటార్ సైకిళ్లు మరియు గంజాయి వినియోగానికి ఉపయోగించే సామగ్రిని చట్ట ప్రకారం స్వాధీనం చేసుకొన్నారు పట్టుబడిన ముద్దాయిలను అనకాపల్లి 11వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా ఫిబ్రవరి 6 వరకు రిమాండ్ విధించడంతో అనకాపల్లి సబ్ జైలుకు తరలించడం జరుగుతుందని తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని గంజాయి అక్రమ విక్రయం, నిల్వలు, సరఫరా చేసిన వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తప్పవని, ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పరవాడ పోలీసులు స్పష్టం చేశారు. అలాగే ప్రజలు కూడా ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు సంబంధించి తమకు తెలిసిన సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని పరవాడ పోలీస్ శాఖ కొరింది.

# ముత్యాలమ్మపాలెం బీచ్ ఉత్సవాలను జయప్రదం చెయ్యండి

- ఈ నెల 28, 29 తేదీలలో జరిగే ఉత్సవానికి చురుకుగా ఏర్పాట్లు
- ఏర్పాట్లను పరిశీలించిన పంచకర్ల ప్రసాద్, చింతకాయల ముత్యాలు

**జయభేరి, పరవాడ :**



పరవాడ మండలం, ముత్యాలమ్మపాలెం సముద్రతీరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న విశాఖ ఉత్సవాలలో భాగంగా జనవరి 28, 29 తేదీలలో జరుగబోవు బీచ్ ఫెస్టివల్ ను జయప్రదం చేయాలని రాష్ట్ర మత్స్యకార సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు , సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు కోరారు. మొదట సముద్రతీరంలో ఫెస్టివల్ లో ఏర్పాటు చెయ్యబడే దుకాణాలుకు సంబందించి ప్రధాన వేదిక ప్రాంతం, ఉప్పుటేరులో ఏర్పాటుచెయ్యబోయే పడవలో విహారానికి సంబంధిన ఏర్పాట్లను జనసేన ఇన్ఛార్జ్ పంచకర్ల ప్రసాద్, సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు వెన్నెల నరసింహారావులు పరిశీలించారు తదనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ముత్యాలు మాట్లాడుతూ వాడచీపురుపల్లి పరిధిలో గల పంచాయతీలు నాయుడుపాలెం, తిక్కవానిపాలెం, వాడచీపురుపల్లి, ముత్యలమ్మపాలెంలకు చెందిన కూటమి నాయకులమంతా ఏకీకృతమై సముద్రతీరం సుందరీకణను చేపడతామని, అలాగే నాలుగు పంచాయతీలకు చెందిన గ్రామస్తులతో ఈ యొక్క పండుగను రాష్ట్ర స్థాయిలో జయప్రదం చేసి, పర్యటంకంగా ముత్యాలమ్మపాలెం సాగరతీరం యొక్క విశిష్టతను తెలియజేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో వివిధ సముద్రతీరాలు ఉన్నప్పటికీ ముత్యాలమ్మపాలెం సముద్రతీరాన్ని ఈ యొక్క బీచ్ ఫెస్టివల్ కు ఎన్నుకోవడానికి కృషి చేసిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మరుగుదొడ్లు, మెడికల్ క్యాంపుల ఏర్పాటు ఉంటుందని అన్నారు.

# కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కాంగ్రెస్.. దొందు.. దొందే..!!

- పథకాల పేర్ల రాజకీయంపై రచ్చ.. రచ్చ
- మోదీ-రేవంత్ ఒక్కటేనా..? ఎంపీని నిలదీసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు
- భువనగిరి ఎంపీకి ఓబుల్ కేశవాపూర్‌లో నిరసన సేగ

**జయభేరి, జనగామ/ఓబుల్ కేశవాపూర్:**



కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ గ్రామంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి విచ్చేసిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓబుల్ కేశవాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణుల నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. గ్రామంలో ధర్నా నిర్వహిస్తున్న ఎంపీని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రశ్నల వర్షంతో నిలదీశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేస్తూ ఎంపీకి మెమోరాండం అందజేశారు. గ్రామంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం పేరు మార్చితే గల్లీల్లో ధర్నాలు చేస్తున్న మీరు, అదే తరహాలో రాష్ట్రంలో గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల పేర్లు మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, మోదీకి మధ్య తేడా ఏముందని వారు ప్రశ్నించారు. రైతుబంధును రైతు భరోసాగా, ఆసరా పెన్షన్లను చేయూతగా, బతుకమ్మ చీరలను ఇందిరమ్మ చీరలుగా, డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా పేరు మార్చారని విమర్శించారు. అలాగే తెలంగాణ తల్లిని పక్కనపెట్టి కాంగ్రెస్ తల్లిని తీసుకువచ్చారని ఆరోపించారు. ఈ మార్పులన్నింటికి ముందుగా సమాధానం చెప్పాకే గ్రామం నుంచి వెళ్లాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తమ్మలి పరుశరాములు, మాజీ సర్పంచ్ ధర్మ జయప్రకాష్ నారాయణ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లు, టిఆర్ఎస్ నాయకులు పంబాల సుధాకర్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ యువకులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ ఎంపియుపిఎస్ పాఠశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవితా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. భారత రాజ్యాంగం విలువలు మరియు వాటి యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. మనకు స్వాతంత్రం వచ్చిన 3 సంవత్సరాల తరువాత మన భారత రాజ్యాంగం అమలులోని వచ్చిందంటే దాని కొరకు మన మేధావి వర్గం ఎంత కష్టపడి రాశారో ఆమె తెలియజేశారు. అందులో అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నావారు డా" బి. ఆర్. అంబేద్కర్ అని అన్నారు. ఒక ముసాయిదా కమిటీనీ ఏర్పాటు చేసుకుని తొమ్మిది మంది సభ్యులతో డా"బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షుడు గా ఎన్నిక కావడం జరిగిందన్నారు.వారు వివిధ దేశాలలో రాజ్యాన్ని పరిశీలించి అందులో నుండి మన భారత దేశ ప్రజలకు మరియు పౌరులకు ఏది మేలు జరుగుతోందో వాటిని మాత్రమే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు.రాజ్యాంగాన్నీ రాయడానికి పట్టిన కాలం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందన్నారు. దానిని రాయడానికి అయినా ఖర్చులు దాదాపు 64 లక్షల అయ్యాయన్నారు. మన భారత రాజ్యాంగం 1949, నవంబర్ 26 నాడు ఆమోదించారు కానీ అది 1950, 26 జనవరి నాడు అమల్లోకి వచ్చిందన్నారు. అప్పటినుండి నేడు 77 వ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. మన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ముఖ్యమైన అంశాలు ప్రాథమిక హక్కులు ,విధులు ,బాధ్యతలు మరియు చట్టాల , న్యాయస్థానాలు గురించి,ఆర్థిక,రాజకీయ, సామాజిక భావ ప్రకటన చేసే అధికారం ప్రతి పౌరుడు ఉంటుందన్నారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛగా ఓటు హక్కును విని యోగించుకునే హక్కు ఉంటుందన్నారు. కులం ,మతం ,వర్గం భేద భావం లేకుండా అందరూ సమానంగానే జీవించే హక్కును పొందుపరిచారనీ వారు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించినటువంటి ఆటల, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ బహుమతుల ప్రధాన దాత గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి. అదేవిధంగా విద్యార్థుల కు మిఠాయి పంపిణీ దాత నాగరాజు స్వామి.ఈ కార్యక్రమంలో సాంస్కృతి కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కవిత ఉపాధ్యాయులు కె.శంకర్, కె.వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ బి.భాస్కర్ రెడ్డి ,ఉప సర్పంచ్ శంకర్, దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.అంజల్ రెడ్డి, ఏఏపి సి చైర్మన్ మంగమ్మ , గ్రామ పెద్దలు, యువజన సంఘం నాయకులు, యువతి యువకులు ,విద్యాభిమానులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడడం దాత అభినందనీయం

**జయభేరి, తుర్కపల్లి, జనవరి 26 :**



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాత దోహదపడటం అభినందనీయమని ములకలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు దాత వాసాలమర్రి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త మెరుగు సురేష్ సహకారంతో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బద్దూ తండా, ములకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుర్కపల్లి, వాసాలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండాపురం యుపిఎస్ పాఠశాల, మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులకు 26 జనవరి, ఆగస్టు 15 కావాల్సిన బహుమతులను అందజేయడం జరుగుతుందని, అందుకు ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఆట పోటీల్లో పాల్గొని విజేతలుగా ఉంది, రాబోవు కాలంలో మంచి క్రీడల్లో నైపుణ్యం సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించి మెరుగు సురేష్ ఇచ్చిన ప్రైజులను ఆయన ఇచ్చిన తోడ్పాటు సద్వినియోగం చేసుకొని మంచి పేరు తీసుకురావాలని కోరారు. అప్పుడే ఆయన చేసిన సేవలు గుర్తుండిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు గులి, ఉపసర్పంచ్ గుండెబోయిన హేమలత, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, నాయకులు బాలు యాదవ్, బాలకృష్ణ, బిక్షపతి, ఏఏపిసి చైర్మన్ గుండెబోయిన సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు కే శ్రీశైలం, ఎస్ సుమలత, విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లిలో ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు




**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి లో సోమవారం భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన ప్రభాత భేరి అందరిని ఆకర్షించింది. విద్యార్థులు చక్కటి వేషాధారణతో దేశ భక్తి గీతాలతో విన్యాసాలు చేస్తూ మహానీయులైన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ చేసిన నినాదాలు అందరిని ఆకర్షించాయి. ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో నిర్వహించిన గణ తంత్ర దినోత్సవ వేడుకలకు గ్రామ సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ ఆంజనేయులు, ఉప సర్పంచ్ కవిత నాగేశ్వర్ రెడ్డి, ఎ ఎ పి సి చైర్మన్ వాకిటి అరుణ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. దేశ భక్తి, జాతీయ భావం పెంపొందించే విధంగా విద్యార్థులు నృత్య ప్రదర్శనలు అందరి హృదయాలను అలరింపజేశాయి. గణ తంత్ర దినోత్సవ విశిష్టత గురించి విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషలలో చేసిన ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. గణ తంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించి క్రీడ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విద్యాభిమానులు బలుసు ఆంజనేయులు తన సొంత ఖర్చుతో బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ ఆంజనేయులు,ఉప సర్పంచ్ కవిత, మాజీ సర్పంచ్ రాందేవ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నాగేష్ గౌడ్, హెచ్ యం లు కెకె శ్రీనివాస్, ఎస్.కల్పన ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, మురళీధర్, దోమ శంకర్, మదన్, కావాలి సుజాత , గ్రామ పెద్దలు రాంరెడ్డి, ఆంజనేయులు, అమరేందర్ రెడ్డి, సత్తయ్య, వెంకట్రాములు, బ్రహ్మయ్య, బాలకృష్టయ్య, బాలయ్య, అంగన్వాడీ కార్యకర్తలు పాండమ్మ, లక్ష్మి, ఓఎస్ అహ్మద్ బిన్ ఇషాక్, కొండన్న విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకించాలి

**జయభేరి, చింతపల్లి :**




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఖండిస్తూ నేడు దేవరకొండ మండలం వద్యా తండ, చింతపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ…దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

పథకం పేరును మార్చే ప్రయత్నాలు చేయడం ద్వారా మహాత్మా గాంధీ ఆశయాలను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవమాన పరుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిధులలో కోతలు విధించడం, పని దినాలను తగ్గించడం, కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించకపోవడం వంటి చర్యల ద్వారా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరుగుతూ, పేద ప్రజల జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని ఆయన తెలిపారు.

గ్రామ స్వరాజ్యం ద్వారానే భారత దేశానికి నిజమైన అభివృద్ధి సాధ్యమని మహాత్మా గాంధీ ప్రవచించారని, అలాంటి మహనీయుడి పేరుతో నడుస్తున్న పథకాన్ని బలహీనపరచడం దేశానికి చేసిన ద్రోహమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను అడ్డుకోవడంలో, మహిళలు, దళితులు, గిరిజనులకు ఉపాధి కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన గుర్తుచేశారు. ఈ పథకాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా ఏకమై ఉద్యమించాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పిలుపునిచ్చారు. ప్రజల హక్కులను కాపాడే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలమూరు జిల్లాలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లాలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ఆయా మండలాలలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వేడుకల సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలను రంగు రంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.

# ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

- 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ - ఇర్షాద్ ఖాన్

**జయభేరి, ఉప్పల్ :**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ఉప్పల్ నియోజకవర్గంలో సర్వే ఆఫ్ ఇండియా సమీపంలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రాజిత పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్), ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాల మధ్య ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా నేతలు రాజ్యాంగ విలువల ప్రాముఖ్యతను వివరించి, దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలంతా కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.





# తెలంగాణ భవన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఎగరవేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**జయభేరి, షాద్ నగర్, జనవరి 26 :**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన గణతంత్ర వేడుకలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ… ప్రపంచంలోకెల్లా అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని నేడు ప్రతి పల్లెలో ,ప్రతి పట్టణంలో, ప్రతి కార్యాలయాలలో, ప్రతి పాఠశాలలను ఎక్కడ చూసినా పండగ వాతావరణం కనిపిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా మన భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రచించిన గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని అన్నారు. ఈ వేడుకలలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

- రాసుమళ్ళ గూడా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, జనవరి 26 :**

రంగా రెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం రాసుమల్లగూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ దొడ్డి రంగయ్య, అధ్యక్షుడు చెవుల నాగభూషణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ ను పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, నాయకులు ,కార్యకర్తలతో కలిసి సోమవారం ఆశిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దొడ్డి రంగయ్య మాట్లాడుతూ…. ప్రజల పక్షాన ఉండి ప్రజా సమస్యల కోసం పోరాడతామని అన్నారు. అధికార పార్టీ నాయకులు వివాదాలు తగాదాలు లేకుండా అందరిని కలుపుకుని ముందుకు కొనసాగాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి మేము ఎప్పుడూ కూడా అడ్డు చెప్పం వచ్చే నిధులు గ్రామానికి తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈదులపల్లి గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

- ప్రభుత్వ పాఠశాల వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- గ్రామ సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జయభేరి, షాద్ నగర్, జనవరి 26 :**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం ఈదులపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీలో ఈదులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల గణతంత్ర దినోత్సవం వేడుకకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల వసతులకు సంబంధించిన సమస్యల వినతి పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ….. ప్రధానోపాధ్యాయులు పేపర్ పై రాసిచ్చిన ప్రతి సమస్యను కచ్చితంగా తొందరలోనే పూర్తి చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఏ సమస్యలు ఉన్న తమ దగ్గరికి తీసుకొస్తే తక్షణ పరిష్కారం కోసం పార్టీలకతీతంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రజాపాలనలో అతిపెద్ద కీలక పాత్ర అని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే శంకర్ ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సిహెచ్.జయరాం గౌడ్, ముత్యాల నరసింహ గౌడ్, ఏ హెచ్.బాలయ్య, ఎస్.పాండు, ఎస్, మల్లేష్, ఏ హెచ్.నవీన్, సిహెచ్ శివకుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ విలేజ్ డెవలప్ మెంట్ సొసైటీ, బంజారా మ్యాక్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవంను ఘనంగా మహిళల సమక్షంలో జరుపుకోవడం జరిగింది. ముఖ్య అతిథి గా VDS పౌండర్ Dr రామయ్య శ్రీమతి ప్రమీల ,జాతీయఅవార్డు గ్రహీత డాక్టర్. బాషా చౌహన్, నిహారిక ,శాంతి, కవిత,లక్ష్మి,సోని, రవి,వివిధ సంఘాల మహిళలు పాల్గొన్నారు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగినది.



# అమ్మబాబోయ్..! బీభత్సం..!!

మాస్ మహారాజ రవితేజ హీరోగా భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సంక్రాంతి కానుకంగా పేక్షకుల ముందుకు వచ్చింది ఈ మూవీ. తిరుమల కిషోర్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆకట్టుకునే కథతో తెరకెక్కిన ఈ సినిమా మంచి టాక్ సొంతం చేసుకుంది. భారీ హిట్ అందుకోకపోయినా ఓమాదిరి హిట్ సొంతంక్ చేసుకుంది తిరుమల కిషోర్ దర్శకత్వం సినిమా.. ఈ పండగకు నాలుగు సినిమాలతో పోటీ పడింది ఈ సినిమా. అయినప్పటికీ మంచి టాక్ సొంతం చేసుకుంది. ఇక ఈ సినిమాలో రవితేజకు జోడిగా క్రేజీ బ్యూటీస్ డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ హీరోయిన్స్ గా నటించారు. జనవరి 13న విడుదలైన ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించారు. ఇక ఈ సినిమాలో సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి ముఖ్యంగా కార్తీకదీపం సాంగ్ ను రీమిక్స్ చేశారు సినిమాలో.. డీజే వర్షన్ లో ఈ సాంగ్ ను సినిమాలో వాడుకున్నారు. ఈ సాంగ్ లో రవితేజ డాన్స్ తో అదరగొట్టారు. రవితేజతో పాటు ఆషిక కూడా స్టెప్పులతో కుమ్మేసింది. వీరితో పాటు ప్రేక్షకులను మరో బ్యూటీ కూడా ఆకర్షించింది. రవితేజ వెనక డాన్స్ చేస్తున్న ఓ చిన్నది తన అందంతో కుర్రాళ్ళ దృష్టిని ఆకర్షించింది. ఆమె డాన్స్ కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె అందానికి కుర్రాళ్ల పడిపోయారు. పై ఫొటోలో కనిపిస్తున్న భామ ఎవరో తెలుసా.? ఆమె పేరు ఎడిన్ రోజ్. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించి మెప్పించింది. గతంలో రవితేజ నటించిన రావణాసుర సినిమాలోనూ కనిపించింది. అలాగే ఎల్ఐకే అనే సినిమాలోనూ నటించింది. వీటితో పాటు హిందీ బిగ్ బాస్ సీజన్ 18లోనూ పాల్గొంది. ఇక ఇప్పుడు భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఈ బ్యూటీ ఐడీ కోసం నెటిజన్స్ తెగ వెతికేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ తన గ్లామర్ తో కవ్విస్తుంది. ఈ బ్యూటీ క్రేజీ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.

# క్రియేటివ్ జీనియస్‌తో కొత్త సినిమా



ఈ ఏడాది 'ఫౌజీ'తో మరోసారి ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు ప్రభాస్. ఇక వచ్చే ఏడాది స్పిరిట్, కల్కి 2 ఉండే అవకాశం ఉంది. 'సలార్‌శౌర్యాంగ పర్వం' కూడా రేసులో ఉంది. ఇంత భారీ లిస్ట్ ఈ తరం హీరోల్లో ఎవరికీ లేదని నిర్మొహమాటంగా చెప్పొచ్చు. తాజా సమాచారం ప్రకారం ఈ లిస్ట్ లో మరో సినిమా కూడా చేరే అవకాశం గట్టిగా కనిపిస్తున్నది. సుకుమార్ దర్శకత్వంలో ప్రభాస్ ఓ సినిమా చేయబోతున్నారట. ఈ సినిమాకు సంబంధించిన కథా చర్చలు కూడా ఇప్పటికే మొదలయ్యాయని తెలిసింది. ప్రస్తుతం రామ్‌చరణ్ సినిమా స్క్రిప్ట్ వర్క్ పనుల్లో సుకుమార్ బిజీగా ఉన్నారు. ఈ సినిమా తర్వాత సుకుమార్ చేసే సినిమా ప్రభాస్‌దే అవుతుందని తెలిసింది. అందుకే ఓ వైపు ఈ సినిమా కథను సిద్ధం చేసే పనిలో సుకుమార్ టీమ్ నిమగ్నమైందని వినికిడి. ఒకవేళ ఇదే నిజమైతే 2028 ద్వితీయార్ధంలో ఈ సినిమా మొదలవ్వొచ్చు. దిల్‌రాజు ఈ సినిమాను నిర్మిస్తారని తెలుస్తున్నది.

# తెరపై హెబ్బా పటేల్.. రెండు కళ్ళు చాలవు..!




అందాల ముద్దుగుమ్మ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, అభినయంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే అభిమానుల మనసు దోచుకుని, టాలీవుడ్ ప్రేక్షకుల ఫేవరెట్ అయిపోయింది. ఈ బ్యూటీ కూమారి 21 ఎఫ్ సినిమాతో తెలుగు అభిమానుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో ఈ అమ్మడు తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తన నటన, గ్లామర్‌తో అందరినీ తన వైపుకు తిప్పుకుంది. తర్వాత తెలుగులో సినిమా అవకాశాలు తగ్గిపోవడంతో, ఈ బ్యూటీ కోలీవుడ్, బాలీవుడ్ చక్కేసి అక్కడ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయింది. దీంతో తెలుగులో ఈ బ్యూటీకి అవకాశాలు రావడం లేదు, ఇక తెలుగు సినిమాల్లో నటించడం కష్టమే అనుకున్నారు ఈ ముద్దుగుమ్మ అభిమానులు. కానీ రీసెంట్‌గా ఈషా హర్రర్ మూవీతో థియేటర్లో సందడి చేసింది. ఈ మూవీలో ఈ బ్యూటీ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఇదే కాకుండా తెలుగులో పలు సినిమాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా చీరకట్టులో సింపుల్ లుక్‌లో కనిపించి, తన అందచందాలతో అందరి మనసు దోచేసుకుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్‌పై ఓ లుక్ వేయండి.

# ఆ వార్తలు విని అలసిపోయా!



టాలీవుడ్‌కి చెందిన ఓ యంగ్ హీరోతో కథానాయిక మీనాక్షి చౌదరి ప్రేమలో ఉందని, త్వరలో వారిద్దరు పెళ్లిపీటలెక్కబోతున్నారని వార్తలు వినిపించాయి. అయితే వీటిపై ఆమె టీమ్ ఇప్పటికే స్పష్టతనిచ్చింది. ఆ వార్తల్లో నిజం లేదని కొట్టిపారేసింది. తాజా ఇంటర్వ్యూలో తన ప్రేమ, పెళ్లి పుకార్లపై మీనాక్షి చౌదరి మాట్లాడింది. తన కెరీర్ ఇప్పుడే ఓ ట్రాక్‌లోకి వచ్చిందని, పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం అస్సలు లేదని స్పష్టం చేసింది. పెళ్లి గురించిన పుకార్లు విని అలసిపోతున్నానని, ఇకనైనా వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరింది. 'ఎక్కడకు వెళ్లినా పెళ్లెప్పుడనే ప్రశ్నే అడుగుతున్నారు. నేను ఎవరితో డేటింగ్ చేయట్లేదు. ఇప్పుడే పెళ్లి చేసుకునే ఆలోచన కూడా లేదు. మరికొన్నేళ్లపాటు సినిమాలపైనే దృష్టిపెడతాను. నిజంగా పెళ్లి చేసుకునే సమయం వస్తే ఆ విషయాన్ని నేనే ముందుగా తెలియజేస్తా' అని మీనాక్షి చౌదరి వివరణ ఇచ్చింది. ఈ భామ త్వరలో 'అనగనగా ఒక రాజు' సినిమాతో ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది.

# ఇప్పటికీ తెగ వింటున్న యూత్..
## 6 ఏళ్లుగా యూట్యూబ్‌లో ట్రెండింగ్ ఈ సాంగ్..




1998లో షారుఖ్ ఖాన్, మనీషా కొయిరాలా నటించిన 'దిల్ సే' సినిమా భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ సినిమాకు ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ ఉండేది. ఈ చిత్రంలోని పాటలన్నీ భారీ విజయాన్ని సాధించాయి.

అయితే ఈ మూవీలో హీరోయిన్ ప్రీతి జింటా ఓ స్పెషల్ సాంగ్ చేసింది. ఆ సాంగ్ ఇప్పటికీ అడియన్స్ హృదయాలను గెలుచుకుంటుంది. ఈ చిత్రం తమిళంలో విడుదలై సూపర్ హిట్ అయ్యింది. అదెనండీ.. తమిళంలో నెంజినిలే నెంజినిలే సాంగ్. హిందీలో ఇదే సాంగ్ జియా జలే. చాలా సంవత్సరాలుగా ఈ సినిమాలో సాంగ్ రికార్డ్స్ క్రియేట్ చేసింది.

ఈ పాటలోని బాణీలు, సాహిత్యం ప్రజల మనస్సులను గెలుచుకుంది. 1998లో దిల్ సే సినిమాలో గుల్జార్ రాసిన ఈ సాంగ్ వధువు భావాలను తెలియజేయడానికి రాశారు. ఈ పాటలోని ప్రతి లైన్ అనేక భావోద్వేగాలను తెలియజేస్తుంది. ఈ పాట సాహిత్యం మాత్రమే కాదు. దీని సంగీతాన్ని కూడా అభిమానులు ఉన్నారు. దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన ఈ సినిమా ఇప్పటికీ చాలా మంది ఇష్టమైన మూవీ. ఈ సినిమాలో జియా జలే సాంగ్ ను మరింత అందంగా తెరకెక్కించారు. A.R. రెహమాన్ స్వరపరిచిన ఈ పాటకు గుల్జార్ సాహిత్యం అందించారు.

ప్రీతి జింటా ఈ సినిమాతో తన అరంగేట్రం చేసింది. ఈ సినిమాలోని ఒక పాట ఇప్పటికీ అభిమానుల నంబర్ వన్ ఎంపిక. ఆ తర్వాత తెలుగు, హిందీ భాషలలో ప్రీతి జింటా వరుస అవకాశాలు అందుకుంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**